అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 27 మే 2025 పేజీలు : 04

మహానాడు ఏర్పాట్లను పరిశీలించిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

కడప తెలుగుదేశం పార్టీ మహానాడు ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఏర్పాట్లపై ఇతర మంత్రులు, పార్టీ నాయకులతో చర్చిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, మే 26 ప్రభాతవార్త

కడపలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడు ఏర్పాట్లను సోమవారం ఉదయం రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ పరిశీలించారు. తన సహచర మంత్రులు నిమ్మల రామానాయుడు, అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, వివిధ కార్పొరేషన్ల చైర్మెన్లు, నాయకులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి వారితో మాట్లాడారు. మహానాడు తరలివచ్చే

-నేటి నుండి మూడు రోజులపాటు కడపలో పసుపు పండుగ

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతోందన్నారు. కాగా కడపలో మంగళవారం నుండి మూడు రోజులపాటు పసుపు పండుగ కొనసాగనున్న విషయం తెలిసిందే.

లక్కప్పను విభేదిస్తూ పార్టీ అధినేత జగన్‌ను కలవనున్న ద్వితీయ శ్రేణి నేతలు..

ఏకపక్ష నిర్ణయాలను వ్యతిరేకిస్తూ ప్రత్యేక సమావేశం నిర్వహించిన వైకాపా నాయకులు

శ్రేణుల మధ్య చిచ్చు రేపే పనులకు పాల్పడుతున్నారంటూ నేతల ఆరోపణలు

మడకశిర టౌన్ మే 26 ప్రభాతవార్త

కులం చూడం మతం చూడను వైకాపా పార్టీ కు కష్టపడే ప్రతి కార్యకర్తకు అండగా ఉండి పదవులను కట్టబెడతామని అధిష్టానం మాటలను వక్రీకరిస్తూ నియోజకవర్గ వైకాపా కీలక నేతలతో సాంప్రదింపులు జరపకుండానే వైసిపి సమన్వయకర్త ఈరలక్కప్ప ఏకపక్ష నిర్ణయాలతో తన కను సన్నల్లో మెలిగే వారికే పార్టీ పదవులు కట్టబెడుతున్న నిర్ణయాన్ని ద్వితీయ శ్రేణులు నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారు , అనునిత్యం వైకాపా పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా వైకాపా పార్టీ అధిష్టాన నిర్ణయాలను తూచా తప్పకుండా పాటిస్తూ నియోజకవర్గంలో పార్టీకు అండగా నిలుస్తూ అధిష్టానం మాటలే శిరోధార్యంగా భావించి నియోజకవర్గ వ్యాప్తంగా వైకాపా పార్టీ బలోపేతానికి ఇప్పటివరకు అకుంఠిత దీక్షతో ప్రతి కార్యకర్త పనిచేస్తు వస్తున్న విషయం విధితమే, ఈ నేపథ్యంలోనే నేతల మధ్య నెలకొన్న అగాధాలు,విభేదాలు కారణంగా 2024 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయం అంచు వరకు వచ్చి చేజారి పోయిందన్న ఆరోపణలు ప్రధానంగా నియోజకవర్గంలో ఆ పార్టీ నేతలు ఆరోపిస్తూ వస్తున్నారు . కాగా గతంలో అధికారంలో ఉండి ప్రజా దారుణం మెండుగా ఉంటున్న పలు నియోజకవర్గంలో నెలకొన్న విభేదాల కారణంగా పార్టీ బలహీనపడడంతో నేతల్లో అధికారం కోల్పోయి చతికేలపడ్డ పార్టీ పూర్వవైవం తీసుకురావడం కోసం వైకాపా పార్టీ అధిష్టానం ప్రత్యేక దృష్టి సారించి వైకాపా పార్టీకి అండగా నిలిచి కష్టపడి పని చేసే కార్యకర్తలను గుర్తించి బలోపేతం చేసుకోవడానికి నిర్ణయం తీసుకుంది , ఈ నేపథ్యంలోని నియోజకవర్గం పరిధిలో వైకాపా పార్టీని పూర్వ వైభవం తీసుకురావడానికి కృత నిశ్చయంతో ఉన్న కార్యకర్తలను గుర్తిస్తూ అసెంబ్లీ నియోజకవర్గ అనుబంధ విభాగాల పదవులను కట్టబెడుతూ చేజారిన అవకాశాన్ని చేజెక్కించుకో వడానికి కంకణం కట్టుకుంది , ఇదంతా ఓ ఎత్తు అయితే ప్రధానంగా 2024 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో గెలుపు అవకాశం చేరువలో ఉన్న నియోజకవర్గంలో పార్టీకు ఉంటున్న కీలక నేతలు శకుని పాత్ర పోషించడంతో చేతికాటికి వచ్చిన అన్నం నోటికాటి దాకా అందకుండా పోయిందన్న చందంగా ఓటమిపాలైనట్లు నమన్వయకర్త ఈరలక్కప్ప మనో వేదనకు గురి అవు తున్నట్లు బోగట్ట , ఈ ర లక్కప్ప భవిష్యత్తులోనైనా తన తలరాతను మార్చుకొని బంగా రు బాట వేసుకో వాలన్న కృత నిశ్చయంతో అడు గులు వేస్తున్నట్లు ఆరోపణలు వినవస్తున్నాయి ,తనదైన శైలిలో తన పంతం నెగ్గించుకోవాలని ఈర లక్కప్ప తన తొలి అడుగులు అధిష్టానం ఆదేశించినట్లు పార్టీ అనుసంధాన పదవులను కట్టబెట్టడం కోసం తనను నమ్ముకున్న కార్యకర్తల కు ఓ కీలక నేత ఆదేశంతో కట్ట పెడుతూ ఏకపక్ష నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం, ఇదే సందర్భంలో వైసిపి పార్టీ ఆవిర్భావం నుండి పగలు రేయి అన్న తేడాలేకుండా పనిచేసిన కార్యకర్తలను విస్మరించి తనను గుడిబండ మండలానికి చెందిన ఓకిలక నేతకు అండగా ఉంటూ వచ్చిన కార్యకర్తలకే అధిక శాతం పదవులు కట్టబెట్టారన్న ఆరోపణలు నియోజకవర్గ వ్యాప్తంగా ఉంటున్న ఆ పార్టీ శ్రేణులే విమర్శలు గుప్పిస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలోనే సమన్వయకర్త ఈరలక్కప్ప పార్టీ లక్కప్ప నమ్మిన నేత మిగతా 4 లో...

జగన్‌రెడ్డి ఇలాఖాలో పసుపు సైన్యం బలం చూపిద్దాం

- మహానాడుకు తరలివెళ్లేందుకు 120 బస్సులు, 100 కార్లు ఏర్పాటు - అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం కలెక్టరేట్, మే 26 ప్రభాతవార్త

ప్రతిపక్ష హోదా లేకపోయినా ప్రతిపక్ష నాయకుడిగా చెప్పుకునే పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్‌రెడ్డి ఇలాఖాలో జరిగే మహానాడు ద్వారా పసుపు సైన్యం బలం ఏంటో చూపిద్దామని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. మూడు రోజుల పాటు జరిగే మహానాడుకు సంబంధించి ఆయన అర్బన్ నియోజకవర్గ నాయకులతో సోమవారం వరుస సమావేశాలు నిర్వహించారు. ఉదయం అర్బన్ టిడిపి కార్యాలయంలో సమావేశం నిర్వహించగా మధ్యాహ్నం నియోజకవర్గ ముఖ్య నాయకులతో ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహానాడు సమన్వయకర్త ఆకాశపుస్వామి, జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడుయాదవ్, నియోజకవర్గ పరిశీలకుడు లక్ష్మినారాయణ, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ అర్బన్ నియోజకవర్గం మహానాడుకు కేవలం 14గంటల ముందు పిలుపునిస్తే ఆరేడువేల మంది హాజరై దిగ్విజయం చేశారన్నారు. ఇప్పుడు అదే స్ఫూర్తితో జగన్‌రెడ్డి ఇలాఖాలో జరిగే మహానాడును కూడా విజయవంతం చేద్దామన్నారు. గతంలో విశాఖపట్టణంలో మహానాడు జరగడం వల్ల మిగతా 4 లో...

ప్రభుత్వ అసుపత్రి లో చిన్నారుల మృత్యు ఘోష

శిశు మరణాలు సాధారణమే జిజిహెచ్ ఆర్ఎంఓ రామకృష్ణయ్య

అనంతపురం వైద్యం మే 26 ప్రభాతవార్త

అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో ఒకేరోజు చిన్నారుల మృత్యుఘోష సంభవించింది. ప్రభుత్వాసుపత్రిలో ముగ్గురు శిశువులు మృతి చెందిన ఘటన కలిచివేసింది. ప్రభుత్వ ఆసుపత్రి గైనిక్ వార్డు వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యంతో ఈ సంఘటన జరిగినట్లు సమాచారం. ఈ ఘటన శనివారం చోటుచేసుకుంది అయితే ప్రభుత్వ సర్వజన వైద్యశాల అధికారులు దీనిని బయటకు పో క్కుకుండా కప్పిపుచ్చే ప్రయత్నం చేశారు. చివరకు బాధితులు ఉన్నతాధికారులను కలిసి గోడు వెళ్ళబోసుకుగా విషయం బయటకు వచ్చిం ది. చిన్నారుల విషయంలో ప్రభుత్వ సర్వజన వైద్యశాల సిబ్బంది వైద్యులు ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో తేటతెల్లమవుతుంది. లక్ష్మీకాంత అనే మహిళ ఈనెల 22వ తేదీన రెండవ కాన్పు నిమిత్తం ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో చేరగా ఆమె ను పరీక్షించిన వైద్యులు సాధారణ కాన్పు జరుగుతుందని భరోసా కల్పించారు. అయితే శనివారం రాత్రి నొప్పులు అధికం కావడం, డ్యూటీ డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో కేవలం పీజీ వైద్యులే సదరు మహిళలకు డెలివరీ చేయడానికి ప్రయత్నించగా శిశువు మెడకు పేగులుచుట్టుకొని మర ణించినట్లు తెలిసింది. మరొక సంఘటనలో 32 వారాల గర్భిణీ కి శిశువు గర్భంలోనే మృతి చెందిన సంఘటన వైద్యులు గుర్తించకుండా సదరు మహిళలకు డెలివరీచేసి బిడ్డ మృతి చెందాడనే చావు కబురు చల్లగాచెప్పారు. కళ్యాణదుర్గం ప్రాంతా నికిచెందిన మరో మహిళకు చెందినశిశువు ఫిట్స్ రావడంతో చనిపోయారని వైద్యులు చెబుతున్నా రు. శనివారం ,ఆదివారం వారాంతం కావడంతో వైద్యులు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఉండడం లేదని వాదన బలంగా వినిపిస్తోంది. ఇందుకు శిశువుల మృతి చెందన సంఘటన ఉదాహరణగా నిలుస్తోంది. ప్రభుత్వ వైద్యం కోసం వచ్చే పేదల ప్రాణాల ను వైద్యులు గాలికి వదిలి తమ సొంత పనులలో మునిగితేలుతున్నా రని పలువు రోగులు వాపోయారు.16 మంది నిష్ణాతులైన వైద్యబృందం ఉన్నప్రభుత్వ సర్వజ న వైద్యశాలలో శిశువుల మృతి సంభవించడం తీవ్ర చర్చనీయాంశంగామారింది. వైద్యుల సమ యానికి అందుబాటులో ఉండడంలేదనే విమర్శలు ఎక్కువగా వినిపిస్తున్న తరుణంలో శిశువుల మృతి ఎక్కడికి దారితీస్తుందో వేచి చూడాలి.

శిశువుల మృతి సాధారణమే... రామకృష్ణయ్య అనంతపురం ప్రభుత్వ సర్వజన వైద్యశాల

చిన్న చిన్న అనారోగ్య సమస్యలతో శిశువుల మృతి సాధారణం. ఇప్పటివరకు కేవలం ఒక శిశువు మాత్రమే మృతి చెందిందారు. మృతి చెందిన మిగతా శిశువుల సమాచారం తెలుసుకొని చెబుతాను. శిశువుల మృతి గురించి ఎక్కడా గోప్యత పాటించలేదు.

రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్‌వైద్య సేవలో ఎలాంటి లోపం లేదు.... ఎస్.షంశాద్ బేగం గైనకాలజీ విభాగ అధిపతి

గర్భిణులకు, శిశువులకు అందించే వైద్య సేవలోఎలాంటిలోపాలులేవు. శిశువుమృతి సంఘ టన తెలిసిన వెంటనే డెలివరీ చేసిన డాక్టర్లతో మాట్లాడాను. శిశువు మెడకు పేగులు చుట్టుకుని ఉండడం వల్ల మరణం సంభవించింది.

అధికారులు క్షేత్రస్థాయిలో వెళ్లి పిజిఆర్ఎస్ అర్జీలను పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి , కలెక్టర్‌కు వినతిపత్రం అందచేస్తున్న జర్నలిస్టులు

తాడిపత్రిటౌన్, మే 26 ప్రభాతవార్త

అధికారులు క్షేత్రస్థాయిలో వెళ్లి పిజిఆర్ఎస్ అర్జీలను పరిష్కరిం చాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం తాడిపత్రిలోని మున్సిపల్ కార్యాలయం సమావేశ భవనంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో తాడిపత్రి ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డితో కలిసి ప్రజల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు ప్రజల నుండి అర్జీలను స్వీకరించే కార్యక్ర మంలో జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ, డిఆర్‌ఓ ఏ.మలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ జి.రామ కృష్ణారెడ్డి, డిప్యూటి కలెక్టర్లు రామ్మో హన్, మల్లికార్జున, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నా రు. ఈ సం దర్భంగా ప్రజల నుండి 364 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించా రు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీదారుల నుండి స్వీకరించిన అర్జీలను అధికారులు పరిష్క రించడంతో పాటు క్షేత్రస్థా యిలో వెళ్లి నేరుగా పరిశీలించి మిగతా 4 లో...

ప్రత్యేక శ్రద్ధతో అర్జీలు పరిష్కరించండి

- నాలుగు పర్యాటక ప్రదేశాల్లో యోగా ప్రదర్శన - జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

శ్రీ సత్యసాయి జిల్లా, మే,26, ప్రభాతవార్త

ప్రతినిధి:ప్రజా సమస్య పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులు సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి 224 అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్‌లో వచ్చిన వినతులపై సమగ్ర ఆడిట్ నిర్వహించాలని అధికారులు ఆదేశించారు. పీజీఆర్ఎస్‌లో వచ్చిన వినతులను, డిఆర్ఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఆర్డీవో, ప్రత్యేక శ్రద్ధపెట్టి వాటిని పరిష్కరించవల సిందిగా ఆదేశించారు. యోగాంధ్ర కార్యక్రమానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రతి ఒక్కరికీ యోగా గొప్పతనాన్ని వివరించి వారితో ఆసనాలను వేయించే ప్రక్రియకు శ్రీకారం చుట్టిం దన్నారు. దీనిలో భాగంగా ఇప్పటికే జిల్లాలో ఎంపిక చేసిన మాస్టర్ ట్రైనీలు, టీఓటీలకు శిక్షణ కార్య క్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. జిల్లాలో నాలుగు పర్యాటక ప్రాం తాల్లో భారీస్థాయిలో యోగా ప్రదర్శించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. దీని ప్రకారం ఈనెల 28 పుట్టపర్తి, జూన్ నాలుగో తేదీన కదిరి, జూన్ 6వ తేదీన ధర్మవరం, జూన్ 15వ తేదీన పెనుగొండ, జూన్ 13వ తేదీన టీచర్స్ మరియు స్టూడెంట్స్ ఆధ్వర్యంలో హిందూపురం నందు గొప్ప యోగా దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది. జూన్ 21వ తేదీన జిల్లా స్థాయిలో లేపాక్షి నందు యోగ ఆంధ్ర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జిఎం నాగరాజు, సెరికల్చర్ జెడి పద్మావతి, ఏపీఎంఐపి పిడి సుదర్శన్, సిపిఓ విజయ్ కుమార్, ఎల్‌డిఎం రమణ కుమార్, ఉద్యానవన శాఖ చంద్రశేఖర్, మత్స్యశాఖ చంద్రశేఖర్ రెడ్డి, డి సిహెచ్ఓ తిపేంద్ర నాయక్, గిరిజన సంక్షేమ అధికారి మోహన్ రావు, సాంఘిక సంక్షేమ శాఖ ప్రతినిధి, శివ రంగ ప్రసాద్, డీఎఫ్ఓ చక్రపాణి, హౌసింగ్ పీడీ వెంకటనారాయణ, డిపిఓ సమత, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ శ్రీదేవి, బీసీ సంక్షేమ శాఖ అధికారి నిర్మల జ్యోతి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ శ్రీమతి సోనీ సహాని,ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ శ్రీదేవి, గ్రామ వార్డు సచివాలయం నోడల్ ఆఫీసర్, సుధాకర్ రెడ్డి, డిఎంఅండ హెచ్ఓ, ఫిరోజ్‌బేగం, జిల్లాఎక్సైజ్ శాఖ అధికారి సహదేవ, ఆర్‌అండ్‌బి ఎస్‌సిఈ సంజీవయ్య, హ్యాండ్లూమ్స్ మరియు టెక్స్ శాఖాధికారి రామకృష్ణ, క్రీడల శాఖ అధికారి ఉదయ భాస్కర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ టీ.ఎస్.చేతన్

40 సంవత్సరాలుగా కంచుకోటగా ఉన్న టిడిపి

- నేడు అసంతృప్తి వర్గ భేదాలతో రగిలిపోతున్న తెలుగు తమ్ముళ్లు

- ఆశించిన రీతిలో మహానాడు కార్యక్రమానికి డుమ్మా కొట్టనున్నారు

అనంతపురం కలెక్టరేట్, మే 26 ప్రభాతవార్త

40 సంవత్సరాల నుండి అనంతపురం జిల్లాలో తెలుగుదేశం పార్టీకి బల మైన కేడర్ వుంది. ఇప్పటివరకు ఐకమత్యంగా పోరాటాలు చేస్తున్న తెలుగు దేశం పార్టీ బలమైన క్యాడర్‌గా వుండడంతో సంవత్సరం క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అనంతపురం జిల్లాలో అత్యధిక మెజా ర్టీతో గెలవడం జరిగింది. సంవత్సరం కూడా పూర్తి కాకనే అర్బన్ ఎమ్మెల్యే పనితీరు బాగాలేదని కార్యకర్తలకు నాయకులకు ఎలాంటి సహకారం ఇవ్వడం లేదని వర్గ భేదలు రావడంతో ప్రస్తుతం జిల్లా కేంద్రంలో తెలుగు దేశం పార్టీ నాయకుల మధ్య నాలుగు ముక్కలుగా చీలిపోయింది. అనంత పురం అర్బన్ విషయానికొస్తే తెలుగుదేశం పార్టీ ఎన్నడూ లేని విధంగా అనంత అర్బన్ తెలుగుదేశం పార్టీ వర్గ పోరుతో క్రమేపీ బలహీనపడుతోం దనిపిస్తోంది. పార్టీ అంతర్గత వర్గపోరుతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోవాలని తహతలాడుతున్న ఎమ్మె ల్యే దగ్గుపాటికి తలనొప్పులు తప్పేలాలేవు. ఇప్పటికే ఆయన స్థానికుడుకాదు వలస పక్షి అని స్వపక్షంలోనే విమర్శనాస్త్రాలు వస్తున్నాయి. అర్బన్‌నియోజకవర్గంలో దాదాపు సంవత్సరం కావస్తున్న కూటమినేతలలో రాజకీయపదవులు ఆశించినవారిలో నిరాశనిస్పృ హలతో అర్బన్ తెలుగుదేశంపార్టీకి బీటలు ఏర్పడుతున్నాయి. 50 డివిజన్లో 4పంచాయతీల్లో కూటమినేతల పదవిపంపకాల్లో అనేకసమస్యల నేపథ్యంలో మరి స్వపక్ష తెలుగుదేశం పార్టీలో మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకరచౌదరి వర్గం, జె.సి పవన్‌రెడ్డివర్గం, ఇటీవల మృతిచెందిన జఖీవుల్లవర్గం, కొండ వీడు సుధాకర్‌నాయుడు వర్గం, అర్బన్ బ్యాంక్ చైర్మన్ జెఎల్ మురళి వర్గం ఇలా అనేక వర్గాలతో తెలుగుదేశం పార్టీ అర్బన్ ఎమ్మెల్యేతో సాన్నిహిత్యం లేకపోవడం వల్ల ఇప్పటివరకు బూత్ ఇన్‌చార్జ్‌లను ఏర్పాటు చేయడంలో విఫలమయ్యారు. ఇటీవల అనంత అర్బన్ మినీ మహానాడు వేదికగా స్థానిక ఎస్‌సి సెల్ నగర అధ్యక్షులు వెంకటేష్ ఆత్మహత్యాయత్నం కలకలం రేపింది. కేవలం దగ్గుపా టి వర్గం వారి సొంత గ్రామమైన బండ్లపల్లి గ్రామస్తులను ముందు పెట్టుకుని అన్ని ఆర్థిక లావాదేవీలు వసూళ్లకు పాటుపడుతున్నారని బహిరం గంగా వినిపిస్తోంది. ఇప్పటికే నగరంలో రుద్ర వైన్స్ పేరుతో దాదాపు అత్యధిక షాపులు ఎమ్మెల్యే అనచరుడుడైన కోనంకి గంగారం కనుసై గల్లో నడుస్తు న్నాయి. అనధికారిగా బెల్ట్ షాపులు కూడా ఈ వైన్ షాప్ కు అనుబంధంగా ఉన్నాయని తెలుస్తోంది. అనేక అవినీతి అక్రమాల మూటను ఎమ్మెల్యే మోస్తున్నాడని అధిష్టానానికి చేరవేస్తున్నారు. వార్డుల్లో బూత్ కమిటీలు క్లస్ట ర్, వార్డు ఇన్‌చార్జ్‌లను అసంతృప్తిగా ఏర్పాటు చేసి మహానా డుకు తీసుకె ళ్తున్నారు. దీనిపై స్థానిక తెలుగుదేశం పార్టీ నేతల్లో తీవ్రంగా అసం తృప్తి నెలకుంది. జిల్లా కేంద్రంలో పార్టీ నాయకులు ఐకమత్యం లేకఎ ోతే స్థానిక ఎన్నికల్లో కూడా ఇబ్బందులు ఎదుర్కునే పరిస్థితి నెలకొంది. కడప లో జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి కూడా గ్రూపులుగానే వెళుతు న్నారు. ఇప్పటికైనా అధిష్టానం అనంతపురం జిల్లా కేంద్రంపై మొగ్గు చూపి నాయకుల మధ్య విభేదాలు లేకుండా కలుపుగోలుగా పనిచేసే విధంగా చూడాల్సిన బాధ్యత అధిష్టానం పైనే వుంది.

జిల్లా ప్రతిభా పురస్కారాలకు దరఖాస్తు చేసుకోండి

ఆర్య ఈడిగ గౌడ సంక్షేమ సంఘం

వివరాలు వెల్లడిస్తున్న సంఘం నాయకులు

హిందూపురం మే 26 ప్రభాతవార్త

శ్రీ సత్య సాయి జిల్లాలో ఆర్య ఈడిగ కులస్తుల్లో చదువులో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఈ ఏడాది కూడా ప్రతిభా పురస్కారాల కింద నగదు ప్రోత్సాహం ఇస్తామని సంఘం నాయకులు వెల్లడించారు. సోమవారం పట్టణంలోని ఈడిగ భవన్ లో విలేకరులతో నాయకులు మాట్లాడారు. ప్రతిఏటా జిల్లాలోని ఈడిగ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలుకింద లక్షలాదిరూపాయలు నగదుప్రోత్సాహంగా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ ఏడాది కూడా ప్రతిభా పురస్కారాలు ఇస్తున్నట్లు చెప్పారు. టెన్త్, ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ కాలేజీల్లో 70 శాతం పైన, ప్రైవేట్ లో 80 శాతం మార్కులు తెచ్చుకున్న వారు అర్హులు అన్నారు. జూన్ 1 నుంచి 30వరకు దరఖాస్తులస్వీకరణ జరుగుతుందని అన్నారు.ఆర్య సంక్షేమ సంఘం, హిందూపురంకి దరఖాస్తు చేయాలని సూచించారు. జులై 13న జిల్లా మహాసభ ఏర్పాటు చేసి ప్రతిభ పురస్కారాలు అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో హిందూపురం ఆర్య ఈడిగ గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు శేఖర్ గౌడ్, జి.రామకృష్ణప్ప, ఆదిమూర్తి, దేవేంద్రప్ప, పుల్లారెడ్డి, సంతేబిదనూరు శ్రీనివాసులు, వినయ్, కిరణ్, తిరుమలేష్ గౌడ్, మొదలవారు పాల్గొన్నారు.

యోగా ఆంధ్రాలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

యోగా చేస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం మే 26 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో నందకిషోర్ ఆధ్వర్యంలో యోగా ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో కార్యాలయం సిబ్బందితో యోగ చేయించి ప్రతి ఒక్కరూ యోగ ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని అధికారులకు సూచించారు.

మొక్కుబడిగా సాగిన కౌన్సిల్ సమావేశం

-ప్రజా సమస్యలపై పెద్దగా చర్చ లేకుండా గంటలోపే మమ అనిపించారు

కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న పవన్‌కుమార్‌గౌడ్

గుంతకల్లు, మే 26 ప్రభాతవార్త

మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్.భవాని అధ్యక్షతన సోమ వారం స్థానిక మున్సిపల్ కార్యా లయంలో జరిగిన కౌన్సిల్ సమావేశం మొక్కుబడిగా సాగింది. ప్రజా సమస్యలపై పెద్దగా చర్చ లేకుండా గంటలోపే మమ అనిపించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ పవన్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ పట్టణంలో పారిశుద్ధ్యం అధ్వానంగా తయారైందన్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో కాలువలు నిండి మురుగునీరు రోడ్లపైకి వస్తోందని దీనిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ప్రధానంగా ప్రస్తుతం కరోనా వదంతు లు వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేయాల్సిన బాధ్యత అధికారులపై వుందని పేర్కొన్నారు. 14వ వార్డు పరిధిలోని సరస్వతి విద్యా మందిరం వద్ద వున్న బ్రిడ్జి కంపోస్ట్ యార్డును తలపిస్తోం దని కౌన్సిలర్ సాయిపోగు రంగమ్మ వాపోయారు. అక్కడ నిత్యం చెత్తను వేస్తుండడంతో అది పేరుకుపోయి మురుగునీరు నిల్వ వుంటోందన్నారు. దీంతో అటువైపు వెళ్లే ప్రజలకు దుర్వాసన వెదజల్లుతుండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. చెత్తను తొలగించి మురుగునీరు అటువైపు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ నయీమ్‌అహ్మద్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీనివాసులు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ అబ్దుల్‌సత్తార్, ఆర్ఐలు ఎర్రిస్వామి, సికె రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించండి జిల్లా ఎస్పీ వి.రత్న

పుట్టపర్తి, మే 26, ప్రభాతవార్త

ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ వి.రత్న

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని జిల్లా ఎస్పీ వి.రత్న సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాల్గొని ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ ప్రజాఫిర్యాదుల పరిష్కారవేదిక కార్యక్రమంలో మొత్తం 70 ఫిర్యాదులు వచ్చాయి. ముఖ్యంగా కుటుంబ కలహాలు, భూతగాదాలు, అత్తారింటికి వేధింపులు, ఆన్లైన్ మోసాలు, తదితర సమస్యలపై ఫిర్యాదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్, లీగల్ అడ్వైజర్ సాయినాథ్, రెడ్డి, ఎస్బి సిఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

యువ రైతు ఆత్మహత్య

డి. హిరేహాళ్, మే 26, (ప్రభాతవార్త)

ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన బొమ్మన (38)

పొలం దుక్కిదున్నేందుకు తన తండ్రి హనుమన్న ఎద్దులు ఇవ్వలేదని బొమ్మన్న (38) మనస్థాపంకు గురై ఆదివారం ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చిందని ఎస్ ఐ గురుప్రసాద్ రెడ్డి తెలిపారు. ఎస్సై అందించిన వివరాల మేరకు తొలకరి వర్షాలు కురువడంతో డి. హిరేహాళ్ మండలం మడేనహళ్లి గ్రామానికి చెందిన మృతుడు పొలం దున్నుకునేందుకు వారం క్రితం తండ్రిని ఎద్దులు అడుగగా తొలి విడత పొలం దున్నుకొనేందుకు ఎద్దులు ఇవ్వడం జరిగిందన్నారు. తిరిగి రెండో విడత పొలం దుక్కిదున్నుకునేందుకు ఎద్దులు ఇవ్వాలని తన తండ్రిని ఆదివారం అడుగగా ఎద్దులు ఇవ్వడానికి అంగీకరించకపోవడంతో మృతుడు తండ్రితో వాగుదానికి దిగి మధ్యాహ్నం పొలం కు వెళ్లి వస్తానని భార్య రాదమ్మ కు చెప్పి వెళ్లాడని రాత్రి అయినా తిరిగి రాకపోవడంతో మృతుడు తండ్రి, బంధువులు పొలం వెళ్లి చూడగా పక్క పొలంలో వేప చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించారని ఎస్సై చెప్పారు. మృతుడికి భార్య ఇద్దరు కూతుర్లు ఉన్నారని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు. ఈ సంఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

చెట్ల తొలగింపును పర్యవేక్షించిన ఏడిఇ నాగేంద్ర

గుంతకల్లు, మే 26 ప్రభాతవార్త

చెట్ల తొలగింపును పర్యవేక్షిస్తున్న ఏడిఇ నాగేంద్ర

విద్యుత్ తీగలకు అడ్డుగా వున్న చెట్ల తొలగింపును ఏడిఇ నాగేంద్ర సోమవారం స్వయంగా పర్యవేక్షించారు. మండలంలోని గుత్తి నుండి పాత కొత్తచెరువు వరకు 33 కెవి లైనుకు అడ్డుగా వున్న చెట్లను గత మూడు రోజుల నుండి జెసిబిలతో తొలగిస్తున్నారు. ఈ లైన్ నుండి గుంతకల్లులోని కొన్ని ప్రాంతాలకు అత్యవసర పరిస్థితుల్లో విద్యుత్ సరఫరా అవుతుంది. ఈ సందర్భంగా ఏడిఇ మాట్లాడుతూ ప్రస్తుతం గాలులతో కూడిన వర్షాలు కురుస్తుండడంతో వినియోగదారులకు విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా ముందస్తు చర్యల్లో భాగంగా చెట్లు తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు.

గోరంట్ల పవర్‌లూమ్స్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల కన్వీనర్ చౌదరికి సన్మానం

గోరంట్ల, మే 26 ప్రభాతవార్త



కన్వీనర్‌ను సన్మానిస్తున్న యూనియన్ నాయకులు

గోరంట్ల మండలం తెలుగుదేశం పార్టీ నూతన కన్వీనర్‌గా ఎంపికైన బాలకృష్ణ చౌదరిని గోరంట్ల మండల శ్రీచౌడేశ్వరి పవర్‌లూమ్స్ వెల్ఫేర్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో యూనియన్ మండల అధ్యక్షులు కట్ట నారాయణ, యూనియన్ మండల సెక్రటరీ బీరేఈశ్వరయ్య, నిమ్మలశ్రీధర్, మండలఉపాధ్యక్షులు వడ్డే నారాయణస్వామి, కట్టారామచంద్ర, మాకంశ్రీనివాసులు, గోపాల్‌నాయక్, మునిస్వామి, తదితరులు బాలకృష్ణచౌదరిని శాలువాలు,పూలమాలలు, తలపాగతో సన్మానించి అభినందించారు. ఈకార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

వర్షాలలో అప్రమత్తంగా ఉండండి

జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి(కల్చరల్), మే 26, ప్రభాతవార్త

వాతావరణ శాఖ తెలిపిన మేరకు రాష్ట్రంలో రానున్న మూడు రోజుల్లో తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు కురుస్తాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ టి. ఎస్.చేతన్ సూచించారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ జిల్లాలోని రేపు తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురుస్తాయని, గంటకి 40కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా రెవిన్యూ సిబ్బంది ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ప్రతిమండలం ప్రధానకేంద్రంలో, డివిజన్‌ప్రధాన కేంద్రాలలో రెవెన్యూ సిబ్బంది 24/7 అందుబాటులో ఉండాలని తెలిపారు. ప్రతి మండల ప్రధాన కేంద్రంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలని, పకృతి వైపరీత్యాలవల్ల ఎలాంటినష్టం జరిగినవెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలని తెలిపారు. కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 08555 289039 ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

యోగాంధ్ర విజయవంతం చేయాలి ఆర్‌డిఓ పి.సువర్ణ

సమీక్షలో మాట్లాడుతున్న ఆర్‌డిఓ సువర్ణ

పుట్టపర్తి (కలెక్టరేట్), మే 26, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం పుట్టపర్తి ఆర్‌డిఓ కార్యాలయంలో వివిధ శాఖలకు చెందిన అధికారులతో కార్యక్రమం నిర్వహణపై సమన్వయసమావేశం నిర్వహించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో సువర్ణ మాట్లాడుతూ మే 21,2025 నుండి జూన్ 21, 2025 వరకు చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈనెల 28న బుధవారం పుట్టపర్తి పట్టణమునందు జరుగు పర్యాటక శాఖ యోగా దినోత్సవం కార్యక్రమాన్ని ఎలాంటి లోటుపాట్లు లేకుండా విజయవంతం చేయాలన్నారు. బుధవారం ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు పుట్టపర్తి లోని విద్యాగిరి రోడ్డు పై పర్యాటక శాఖ యోగాదినోత్సవ కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు, మహిళా శిశు సంక్షేమం, వైద్య ఆరోగ్య ఉద్యోగ సిబ్బంది,స్వచ్ఛంద సేవా సంస్థలు, విద్యార్థులు తదితరులతోపాటు సమాజంలోని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొనివిజయవంతం చేయాలని కోరారు. ఈ మేరకు చేపట్టవలసిన పనులపై డిఆర్‌డిఏ, మెప్మా, క్రీడ అభివృద్ధి సంస్థ,మున్సిపల్, పోలీసు, వైద్య ఆరోగ్యశాఖ, ఎస్సీ బీసీసంక్షేమశాఖలు, డ్వామా బ్యాంకర్లు,అధికారులతో ఆర్‌డిఓ సమీక్షించారు. ఈసందర్భంగా ఆర్డీవోమాట్లాడుతూ యోగా సాధన వల్ల చక్కటి ఆరోగ్యంతో పాటు మనశ్శాంతి లభిస్తుందని, మానసిక ఒత్తిళ్లు సమస్యలు తగ్గే అవకాశం ఉంటుందని,శరీరఉల్లాసం, ఉత్సహానికి యోగ ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. ఈ విషయాలను ప్రతి ఒక్కరూ గమనించి యోగా కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలని తెలిపారు. యోగానంద రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అలాగే యోగాంధ్ర క్యూఆర్ కోడ్ ద్వారా కూడా రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చన్నారు. ఈఅవకాశాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, అలాగే యోగా పై అవగాహన పెంపొందించుకొని కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆర్డిఓ పేర్కొన్నారు. విద్యా గిరి రోడ్డుపై బుధవారం ఉదయం వేదిక ఆసనాల ప్రక్రియకు అవసరమైన ఏర్పాట్లు, ట్రాఫిక్ మళ్లింపు, డ్రోన్ ఏర్పాటు, పార్కింగ్, ప్రజల భాగస్వామ్యం తదితర అంశాలపై ముందస్తు ప్రణాళిక చర్యలు చేపట్టే విధంగా అధికారులకు సూచించారు. సంబంధిత శాఖ అధికారులు సమన్వయం చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు కృషి చేయాలి అన్నారు. ఈ సమావేశంలో పుట్టపర్తి డి.ఎస్.పి విజయకుమార్, డిఆర్‌డిఏ పిడి మరియు ప్రోగ్రాం కన్వీనర్ నరసయ్య, జిల్లా క్రీడాభివృద్ధి సంస్థ అధికారి ఉదయభాస్కర్, డ్వా మా పిడి విజయానంద్, డి ఎం హెచ్ వో డా.ఫిరోజ్ బేగం, సాంఘిక సంక్షేమ శాఖ డిడి శివరంగ ప్రసాద్, బీసీ సంక్షేమ శాఖ అధికారి నిర్మలా జ్యోతి, మున్సిపల్ కమిషనర్ క్రాంతి, డిఎల్‌డివో సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరంలో ప్రత్యేక హెర్బల్ పార్క్ ఏర్పాటుకు స్థల పరిశీలన...!

ధర్మవరం, మే 26(ప్రభాతవార్త)

హెర్బల్ పార్క్ కోసం స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ధర్మవరంలో రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రిసత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ప్రత్యేక హెర్బల్ పార్క్ కోసం అధికారులు స్థలాలను పరిశీలించారు. సోమవారం ఏపీ మెడిసినల్ అండ్ అరోమెటిక్ ప్లాంట్స్ బోర్డు సీఈఓ చంద్రశేఖర్, ఆర్డీఓ మహేశ్, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, తహసీల్దార్ నటరాజ్, ఉద్యానవన శాఖ అధికారి అమరేశ్వరి, డిప్యూటి తహసీల్దార్ సురేశ్, బీజేపీ నాయకులు హరీశాబాబు పట్టణంలోని గాంధీనగర్, రాంనగర్ ప్రాంతాలలో మున్సిపల్ స్థలాలను పరిశీలించారు. ఈ హెర్బల్ పార్క్ 58 రకాల ఔషధ గుణాలు కలిగిన మొక్కలు నాటేలా ప్రణాళిక రూపొందించబడిందన్నారు. ప్రజలకు ఆరోగ్యసాధన, ప్రకృతితో సమీప్యత ఉండే అవకాశాన్ని కల్పించడంతోపాటు ఆయుర్వేద వైద్యానికి అవసరమయ్యే మూలికల పెంపకానికి ఇది కేంద్రబింధువుగా నిలబడిందన్నారు. ధర్మవరం ప్రజల ఆరోగ్యఅభివృద్ధికి, ప్రకృతి సంపదను పరిరక్షించేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

చిల్ల కొండయ్య పల్లి కొండల్లో కలకలం రేపుతున్న మనిషి పుర్రె

తాడిమర్రి మే 26 (ప్రభాతవార్త)

మనిషి పుర్రెను పరిశీలిస్తున్న తాడిమర్రి ఎస్ఐ కృష్ణవేణి , (ఇన్ సెట్ లో) మనిషి పుర్రె

మండల పరిధిలో చిల్లకొండయ్య పల్లి గ్రామం సమీపంలో గల నక్కల తిప్పకొండ లో ఒక గుర్తు తెలియని మనిషి పుర్రె ఉన్నదని గొర్రెల కాపరి నాగరాజు ఇచ్చిన సమాచారం మేరక ఎస్సై కృష్ణవేణి పుర్రె ఉన్న స్థలానికి చేరుకుని పరిశీలించి అనుమానస్పద మృతి పై విచారణ నిమిత్తం జుళివీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి గుర్తు తెలియని మనిషి మృతి పై దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్సై కృష్ణవేణి తెలిపారు. అదేవిధంగా గత కొద్ది రోజులుగా మండల పరిధి గ్రామాలలో ఎవరైనా కనిపించకుండా పోయినట్లయితే పోలీసుల దృష్టికి తీసుకురావాల్సిందిగా కోరుచున్నామని ఎస్ఐ కృష్ణవేణి తెలిపారు.

కౌలు రైతులందరికీ అన్నదాత సుఖీభవ సాయం రూ.20వేలు ఇవ్వాలి

-తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషాకు విన్నవించిన కౌలు రైతు సంఘం



తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషాకు వినతిపత్రం అందిస్తున్న కౌలు రైతు సంఘం నాయకులు

ఉరవకొండ, మే 26 ప్రభాతవార్త

కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వమే 20వేల రూపాయల సాయం అందించాలని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎ.రంగారెడ్డి, ఎం.బాలరంగయ్య, నియోజకవర్గ అధ్యక్షుడు రేణిమాకులపల్లి సురేష్, కార్యదర్శి పెద్దముష్టూరు వెంకటేష్ కోరారు. పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషాను కలిసి కౌలురైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కౌలు రైతులకు 90శాతం రాయితీతో విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులను ప్రభుత్వం అందించాలన్నారు. వేరుశెనగ విత్తనాలు ప్రతి కౌలు రైతుకు 6 ప్యాకెట్లు అందించాలని, దేవాలయాల భూములను భూమిలేని నిరుపేదలకు గతంనుండి సాగులోఉన్నవారికి కౌలుకు ఇవ్వాలన్నారు. ఆత్మహత్యలు చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలకు ఎలాంటి షరతులు లేకుండా 10 లక్షల రూపాయలు పరిహారం అందించాలని, హంద్రీనీవా కాలువను 10వేల క్యూసెక్కుల సామర్థ్యంతో వెడల్పు చేసి చివరి ఆయకట్టు భూములకు సాగునీటి అందించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. శ్రీరామిరెడ్డి, సత్యసాయి తాగునీటి సరఫరా కార్మికుల సమస్యలు పరిష్కరించి తాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కమిటీ సభ్యులు రాంమూర్తి, నారాయణస్వామి, ఆంజనేయ, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

వైసిపి పార్టీకి బిగ్ షాక్

వైసిపి పార్టీ వీడి టిడిపిలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, అబ్జర్వర్ శివప్రసాద్,

మడకశిర టౌన్ మే 26 ప్రభాతవార్త,

మడకశిర మండలం ఆమిదాల గొంది పంచాయితీ ఎఆర్ ,రొప్పం గ్రామానికి చెందిన దాదాపు 60 కుటుంబాల వైకాపా పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. పట్టణంలోని బాలాజీ నగర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వైసిపి పార్టీకి చెందిన 60 కుటుంబాలు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలోకి చేర్చుకొని వారికి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వైసీపీ పార్టీ నుండి టిడిపిలోకి చేరినఖినాయకులు మాట్లాడుతూ:కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి తెలుగుదేశం పార్టీకి ఆకర్షితులై పసుపు కండువా కప్పుకోవడం జరిగింద న్నారు.నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లు చేస్తున్న అభివృద్ధి సంక్షేమం కార్యక్రమాలకు ఆకర్షితులై కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మడకశిర మండలం ఆర్ అనంతపురం దగ్గర డిఫెన్స్ పరిశ్రమలు, బుల్లసముద్రం గ్రామ సమీపంలో సోలార్ పార్క్, లేపాక్షి మడకశిర మధ్యలో హెచ్ ఏ ఎల్ పరిశ్రమలకు సంబంధించి పదివేల ఎకరాలలో పరిశ్రమలు ఏర్పాటు, రైతుల నుండి లంచాలు లేకుండా నాయకులకు ముడుపులు చెల్లించకుండా నేరుగా రైతులకే ట్రాన్స్ఫార్మర్లు పంపిణీ , చేశారని .గత వైసిపి పాలనలో ఐదు సంవత్సరాలలో మడకశిర నియోజకవర్గంలో ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమాలకు నోచుకోలేదని వైసిపి పార్టీలో అంతర్గత పోరు ఎక్కువ కావడంతో కార్యకర్తలకు ఏమాత్రం గౌరవం దక్కని వైసీపీ పార్టీలో ఉండలేక తెలుగుదేశం పార్టీలో చేరి సొంత గ్రామాలను సొంత పంచాయతీలను అభివృద్ధి చేసుకోవాలని సదుద్దేశంతో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి పరిశీలకులు శివప్రసాద్, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, కౌన్సిలర్లు రాజా, ఉమాశంకర్,ప్రధాన కార్యదర్శి రంగే గౌడ్,క్లస్టర్ ఇన్చార్జులు నరేష్, నాగరాజు, నాగరాజు,బాబు, యూనిట్ ఇన్చార్జ్ రామచంద్ర, భాస్కర్ రెడ్డి, గిరి, నరసే గౌడ్, గోపాల్ రెడ్డి,ముత్యాలప్ప ,తదితరులు పాల్గొన్నారు.

బి.సి కాలనీలో పర్యటించిన కమీషనర్ జబ్బార్‌మియా

గుత్తి, మే 26 ప్రభాతవార్త

మున్సిపల్ కమీషనర్ పరిశీలిస్తున్న దృశ్యం

గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని బి.సి కాలనీలో సోమవారం మున్సిపల్ కమీషనర్ జబ్బార్ మియా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన 2500కు పైగా గృహాలు ఉన్న కాలనీకి, జాతీయ రహదారి నుండి ప్రధాన రస్తా 40 అడుగుల వెడల్పుతో నిర్మించేందుకై కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు పరిశీలించారు. అదేవిధంగా గంగమ్మ గుడి పక్కన వున్న ఓ ప్రైవేట్ వ్యక్తి స్థలంలో ముళ్ళ పొదలు విపరీతంగా పెరిగిపోయి పాములకు నివాసం కావడంతో కాలనీవాసుల ఫిర్యాదు మేరకు ఆ ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. మూడు రోజుల వ్యవధిలోగా కంపచెట్లు తొలగించాలని స్థల యజమాన్ని ఆదేశించారు. అదేవిధంగా కాలనీలో పలు సమస్యలను పరిశీలించి వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని కమీషనర్ కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ మహబూబ్‌బాష, హెల్త్ కార్యదర్శి వనజాక్షి, టిడిపి ఇన్‌చార్జ్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన 10వ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు

-సోషియల్ పరీక్షకు 187 మంది విద్యార్థులు గైర్హాజరు

ఉరవకొండ, మే 26 ప్రభాతవార్త

10వ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు ముగిసాయి. సోమవారం జరిగిన సోషియల్ పరీక్షకు 187 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఐదు పరీక్షా కేంద్రాల్లో జరిగిన పరీక్షకు 696 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 509 మంది హాజరయ్యారు. స్థానిక ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంల్లో 141 మందికిగాను 99 మంది హాజరుకాగా 42 మంది గైర్హాజరయ్యారు. జెడ్పీ సెంట్రల్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 123 మందికిగాను 84 మంది హాజరుకాగా 39 మంది గైర్హాజరయ్యారు. జెడ్పీ బాలికోన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 99 మందికిగాను 75 మంది హాజరుకాగా 24 మంది గైర్హాజరయ్యారు. వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాల కేంద్రంలో 181మందికిగాను 139 మంది హాజరుకాగా 40 మంది గైర్హాజరయ్యారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో 152 మందికిగాను 112 మంది హాజరుకాగా 40 మంది గైర్హాజరయ్యారు.

రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణను ఆపాలి

- తహశీల్దార్ కార్యాలయం ముందు రైతులు ధర్నా - ఆత్మహత్యలే శరణ్యమంటూ కొండూరు రైతులు గగ్గోలు

ర్యాలీగా వస్తున్న కొండూరు రైతులు , లేపాక్షి తహశీల్దార్ కార్యాలయం ముందు బైటాయించిన రైతులు

లేపాక్షి, మే 26 ప్రభాతవార్త

డిప్యూటి తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

మండలంలోని కొండూరు, తిమ్మగానపల్లి గ్రామాల్లో భూసేకరణను ఆపాలని వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్, సోమందేపల్లి మండల రైతు సంఘం అధ్యక్షుడు పెద్దన్నల ఆధ్వర్యంలో కొండూరు రైతులు సోమవారం రెవెన్యూ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. కొండూరు క్రాస్ ఆర్చ్ గేట్ నుండి రెవెన్యూ కార్యాలయం వరకు రైతులు ర్యాలీగా వచ్చి తహశీల్దార్ కార్యాలయం ముందు బైటాయించారు. ఈ సందర్భంగా భూ సేకరణకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు ప్రవీణ్ మాట్లాడుతూ ప్రభుత్వం కర్మాగారల నిర్మాణం పేరుతో లక్షలాది ఎకరాలు ఇప్పటికే సేకరించారన్నారు. అది నిరుపయోగంగా వుండగా

03ATP26_03ATP26.qxd 26-05-2025 PM 11:21 Page 1

దళితుల భూములు ఆక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

- భూ బాధితులతో పెద్ద ఎత్తున పోరాటం చేస్తాం సాకే హరి

అనంతపురం న్యూటౌన్, మే 26 ప్రభాతవార్త

దౌర్జన్యంతో అక్రమంగా దళితులు భూములు ఆక్రమిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు దళితుల భూములు కాపాడాలని జేఏసీ ఆధ్వర్య ంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సాకే హరి మాట్లాడుతూ.. దళితుల వ్యవసాయ భూములు ఇల్లు స్థలాలు, గడ్డివాములు చివరకు స్మశానవాటికలను సైతం దౌర్జన్యంగా కబ్జా చేయడం పరిపాటిగా మారింద న్నారు. పామిడి పట్టణ కేంద్రంలో సర్వే నం 319/1ది1 3 ఎకరాల 12 సెంట్లు ముత్తాతల వారసత్వంగా వచ్చిన భూమిలో మాల వెంకట చలపతి ఏళ్ల తరబడి అనుభవంలో ఉండగా అక్రమణదారులు సతీష్ కుమార్, మోహ నకృష్ణలు కోర్టు ఉత్తర్వులు సాకుగా చూపి దౌర్జన్యం చేస్తున్నారని వాపో యారు.

93 యాక్ట్ ప్రకారం దళితులుకు అనుకూలంగా కోర్టు ఆర్డర్ ఇవ్వడం జరిగిందన్నారు. దశాబ్దాల కాలం గా దళితులు భూమిలో ట్రాక్టర్ మెకానిక్ షెడ్డు సర్వీసింగ్ సెం టర్ పెట్టుకొని జీవి స్తుంటే, భూ మిని కాజేయాలను కున్న వారు జెసిబితో ధ్వంసం చేస్తుంటే అడ్డు పోయిన చలపతిని చంపుతా మని బెదిరించడం అన్యాయ మ న్నారు. అంతేకాకుండా ప్రైవేట్ వ్యక్తులతో దాడులు చేయించడా నికి కూడా కుట్రలు చేస్తూ వేటా డడం జరుగుతోం దన్నారు. మాల వెంకట చలపతికి ప్రాణహాని ఉం దని కాపాడా లని అదనపు ఎస్పీ గారికి ఫిర్యాదు చేశా మన్నారు. త్వరలో దళితులకు న్యాయం, రక్షణ కోసం క్షేత్రస్థాయిలో జేఏసీ ఆధ్వర్యంలో పర్యటించి అధికారులను కలుస్తామ

నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

న్నారు. కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు ఓబులేసు, ఎపి మాల సంక్షేమ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు కోట్ల గంగాధర్, ఫైట్ ఫర్ ఫ్రీ రైట్స్ వ్యవస్థాపకులు కేపి రాజు, సమతా సైనిక్ జిల్లా అధ్యక్షులు సుగామంచి శ్రీనివాసులు, ఎస్సీ ఎస్టీ ప్రజా సమైక్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లూరు ప్రసాద్, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ జేఏసీ ఓబుల్ రాజు, ఇండ్ల రమేష్, జేఏసీ నాయకులు రాకెట్ల సూర్యనారాయణ, నరేంద్ర, కదిరప్ప, మధు, వెంకట్రాముడు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలి

- సిపిఐ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా

తనకల్లు, మే 26 ప్రభాతవార్త

తనకల్లు మండలం బొంతలపల్లి గ్రామం సర్వేనెంబర్ 183-ఏ ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న నిరుపేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.వేమయ్యయాదవ్ మాట్లాడుతూ సిపిఐ, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఇళ్లు లేని నిరుపేదలు, దళిత, బడుగు బలహీన వర్గాలకు చెందిన పేదలు గుడిసెలు వేసుకుని దాదాపుగా 150 కుటుంబాలు రోజు వారి కూలి పని చేసుకుంటూ 4 సంవత్సరాల నుండి ఇక్కడే నివాసం వుం టున్నారన్నారు. ఇంటి పట్టాలు మంజూరు చేయాలని పలుమార్లు అధికా రులకు అర్జీలను ఇవ్వడం జరిగిందన్నారు. అయినా అధికారుల నుండి ఎలాం టి స్పందన లేదన్నారు. ప్రస్తుతం తనకల్లు తహశీల్దార్ గుడిసెలు ఖాళీ చేయమని లేదంటే పోలీసుల సమక్షంలో గుడిసెలను తొలగిస్తామని అంతేకాకుండా గుడిసెలు వేసిన వారిపై కేసులు పెడతామని చెప్పి భయభ్రాం తులకు గురి చేయడం సరికాదన్నారు. కచ్చితంగా గుడిసె వేసుకున్న ప్రతి ఒక్కరికి ఇంటి పట్టాలు మంజూరు చేయాలని లేదంటే పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్ర

కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన చేపడుతున్న సిపిఐ నాయకులు

మంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బి.కదిరిప్ప, సిపిఐ కదిరి డివిజన్ కార్యదర్శి నల్లజోడు పవన్, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చౌడప్పయాదవ్, మండల కార్యదర్శులు రెడ్డప్ప, అంజనప్ప నాయ కులు రవి, నిజాముద్దీన్, రెడ్డప్ప, సుగుణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతులకు స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ ఖాళీలు తగ్గించరాదు

డిఇఓకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, మే 26 ప్రభాతవార్త

2023 సంవత్సరంలో ఎస్ఏ ఇంగ్లీష్ తాత్కాలిక పదోన్నతులు 230 ఇచ్చారు ప్రస్తుతం జరుగు తున్న పదోన్నతులలో అంతకు తగ్గకుండా ఇవ్వాలని 2652025 న శారద మున్సిపల్ హై స్కూల్లో నిరసన కార్యక్రమం చేసిన దానిలో పాల్గొని తదనం తరం జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు గారికి వినతిపత్రం ఇచ్చిన దాంట్లో పాల్గొన్నవారు జి సూర్యుడు, నాగభూషణ, కేశవరెడ్డి, జయరాం నాయక్, సిరాజుద్దీన్, శ్రీనివాసులు నాయక్,శ్రీదేవి, విజ యశ్రీ, సురేష్, కృష్ణారెడ్డి, పీరు నాయక్, వన్నా రెడ్డి, సూర్యనారాయణ, క్షీర లింగేశ్వర్, వెంకటేష్, రసూల్, ఓబిరెడ్డి, నరసింహులు, విశ్వనాథ్ రెడ్డి, రాజశేఖర్, శివప్రసాద్, మధు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోండి

- జిల్లా టిడిపి అధికార ప్రతినిధి డేగల కృష్ణ, గుమ్మేపల్లి సర్పంచు డేగల లలితమ్మ

ఫారం పాండ్ల పనులను ప్రారంభిస్తున్న డేగల కృష్ణమూర్తి

శింగనమల, మే 26 ప్రభాతవార్త

ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవానలి జిల్లా టిడిపి అధి కార ప్రతినిధి డేగల కృష్ణ, గుమ్మేపల్లి పంచాయితీ సర్పంచు డేగల లలితమ్మ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని గుమ్మేపల్లి గ్రామంలో ఉపాధిహామీ పథకం కింద ఫారం పాండ్లు పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా అత్యధికంగా కూలీలకు ఉపాధి హామీ పనులను కల్పిస్తున్నారని గుమ్మేపల్లి పంచాయితీలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను కూలీల వివరాలను, వారికి అందుతున్న వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. పనులు లేని కూలీలకు ఉపాధి హామీ పనులు ఆర్థిక తోడ్పాటునందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ కూలీలు, సిబ్బంది పాల్గొన్నారు.

పేకాటస్థావరంపై దాడులు

పేకాటస్థావరంపై పోలీసులు దాడులు చేసిన దృశ్యం

తాడిపత్రిటౌన్, మే 26 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని గన్నెవారిపల్లికాలనీలోని శిథిలావస్థలో వున్న పద్మాలయ థియేటర్‌లో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 5 మంది పేకాటరా యుళ్లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 5,910 రూపాయలను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఎస్సీసెల్ మండల అధ్యక్షుడిగా యల్లేశ్వర్

యల్లేశ్వర్

ఓబుళదేవరచెరువు, మే 26, ప్రభాతవార్త : వైఎస్సార్‌సిపి ఎస్సీ సెల్ మండల అధ్యదుగా యల్లే శ్వర్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం యల్లేశ్వర్ మీడియాతో మాట్లాడు తూ...పార్టీ అధిష్టానం ఎస్సీ సెల్ ఓబుళ దేవరచెరువు మండల అధ్యక్షుడిగా నన్ను ఎంపిక చేసి విశిష్ట బాధ్య తను అప్పగించిందన్నారు. నాపై విశ్వాసంతో ఇచ్చిన బాధ్యతకు కట్టుబడి వారి నమ్మకాన్ని వొమ్ముచేయకుండా పార్టీ అభివృద్ధికి, ఎస్సీల సమస్యల పరి ష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, ఎంపీపీ పర్వీన్‌భాను, జడ్పీటిసి కుర్లి దామోదర్‌రెడ్డి, సొసైటీ మా జీ అధ క్షుడు రామసుబ్బారెడ్డి, కన్వీనర్ లక్ష్మిరెడ్డికి తన ఎంపికకు సహక రించిన నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియచేస్తు న్నానన్నారు.

ఉద్యోగి బాధ్యతలకు విరుద్ధంగా విధులు నిర్వర్తించలేం

- ఏపీ మెడికల్ హెల్త్ మినిస్టీరియల్ సర్వీస్ అసోసియేషన్ నాయకులు

డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయ ఏవో కు వినతి పత్రం అందిస్తున్న ఉద్యోగ సంఘం నాయకులు

అనంతపురం వైద్యం మే 26 ప్రభాత వా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్లు ఈ హెచ్ ఆర్(ఓపి చీటీలు రాసే విధానం) విధులను నిర్వహించాలని నిబంధ నతమ ఉద్యోగి బాధ్యతలకు విరుద్ధంగా ఉన్నాయని వాటిని నిర్వర్తిం చలేమని ఏపీ మెడికల్ హెల్త్ మినిస్టర్ సర్వీస్ అసోసియేషన్ నాయకులు అన్నారు. సోమవారం డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయానికి అసోసియేషన్ అధ్యక్షుడు మక్బూల్ అహ్మద్ ఆధ్వర్యంలో చేరుకొని కార్యాలయ ఏవో గిరిజ మనోహర్‌కు ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తమ ఉద్యోగి బాధ్యతల ప్రకారం విధులను నిర్వహిస్తున్నామని కానీ ఇప్పుడు అదనంగా ఓపీ చీటీలు రాసే విధానాన్ని అమలు చేయాలని ఉన్నతాధికారులు తమపై ఒత్తిడి తెస్తున్నారని ఇది సమం జసం కాదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ద్వారా ఈ ఉత్తర్వులను సమీక్షించాలని వారు కోరారు. ఇవే కాక పే రోల్స్, సి ఎఫ్ ఎం ఎస్ బిల్స్ ప్రాసెసింగ్, మానవ వనరుల లోటు లాంటి అనేక సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించాలని కోరారు ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి నాగేంద్ర, గౌరవాధ్యక్షులు కే .రమణ, అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీనివాస కుమార్ ,ట్రెజరర్ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

సీయం చంద్రబాబు, డి.సీయం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం

సీయం చంద్రబాబు, డిప్యూటీ సీయం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న డీలర్లు

శింగనమల, మే 26 ప్రభాతవార్త

గత ప్రభుత్వం అమలు చేసిన యండియు ఆపరేటర్లను తీసివేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డి.సీయం పవన్ కళ్యాణ్, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించడంతో సోమ వారం మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయం వద్ద మండల పరిధిలోని డీలర్లు అందరూ సీయం నారా చంద్ర బాబునాయుడు, డిప్యూటీ సీయం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో డీలర్లు డేగల శ్రీనివాసులు, చెన్నయ్య, సత్య నారాయణ, శివ, పక్కీరప్ప, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద అన్నదానం

భోజనం వడ్డిస్తున్న దృశ్యం

పుట్లూరు, మే 26 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

గత 84 సోమవారాలుగా దాతల సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఆలయం అభివృద్ధి చేయడానికి గాను ప్రతి సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతోందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు ఆర్.ఓబులేసు, ఎంవి సుబ్బయ్య, మొద్దుగాల్ల గంగాధర్, భారతీయ జనతాపార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసులరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసం కాపర్‌వైర్ చోరి

దుండగుల చేతిలో ధ్వంసం అయిన ట్రాన్స్‌ఫార్మర్

ఓబుళదేవరచెరువు, మే 26, ప్రభాతవార్త : మండల పరిధిలోని తంగే డుకుంట పంచాయితీ గొల్లవారిపల్లికి రైతు చేతన్‌ప్రకాష్ పొలంలో ఆదివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ట్రాన్స్‌ఫార్మర్ ధ్వసం చేసి కాపర్‌వైరు చోరి చేశారు. ఈ విషయమై పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేసినట్లు బాధిత రైతు వాపోయాడు. ట్రాన్స్‌ఫార్మర్ పరిధిలో పలు రకాల పంటలు సాగు చేశానని దుండుగులు ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసం చేయడంతో పంటలకు నీరు ఎవిధంగా అందించాలో అర్థం కాకుండా ఉందన్నారు. అసలే గిటు బాటు ధరలేక, చీడపీడలతో నష్టపోతున్న రైతన్నకు ఇలాంటి చర్యల వల్ల రైతు మరింత ఆర్థికంగా చితికిపోతున్నారని, అన్నంపెట్టే రైతన్నలకు నష్టం కలిగించే ఇలాంటి వారి పట్ల పోలీసులు కఠినంగా వ్యవహరించాలని ఆయన కోరారు.

ఎపిటిడబ్ల్యూ పాఠశాలలో దరఖాస్తులు చేసుకోండి

అనంతపురం న్యూటౌ, మే 26 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉన్న 9 ఎపిటిడబ్ల్యూ పాఠశాలలలో 2025-26 విద్యా సంవత్సరమునకు ప్రవేశముల కొరకు ఉన్న 3వ తరగతి, 4వ, 5వ, 6వ, 7వ, 8వ, 9వ బ్యాక్‌లాగ్ కింద ఎస్‌టి విద్యార్థులచే ఖాళీ సీట్లు ఉన్నట్లు అనంతపురం గిరిజన సంక్షేమ అధికారి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అడ్మిషన్ కావాల్సిన వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని, ఉన్న సీట్లకు ఎక్కువగా దరఖాస్తులు వచ్చినచో ఈ నెల 30న లాటరీ తీసి సీట్లు కేటాయించడం జరుగుతుందని, ఈ తేదీని వచ్చే నెల 4కు పెంచారని ఇతర సమాచారం కొరకు ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్స్‌ని సంప్రదించాలని కోరారు.

సర్వే వేగవంతం చేయండి

అనంతపురం న్యూటౌన్, మే 26 ప్రభాతవార్త

సాంఘిక సంక్షేమ శాఖ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంచాలకుల అధికారుల సూచ నల మేరకు 2023-24 విద్యా సంవత్సరమునకు సంబంధించి ఫీజు రియం బర్స్మెంట్ బకాయిల వివరాల కొరకు సంబంధిత సచివాలయ ఉద్యోగులు జరుపుతున్నటువంటి సర్వేలో భాగంగా, జ్ఞానభూమి మొబైల్ అప్లికేషన్‌లో 2023-24 విద్యా సంవత్సరం నందు మొదటి విడత కింద మంజూరు చేసిన ఫీజు రియంబర్స్మెంట్ మొత్తం వివరాలు మరియు 2023-24 విద్యా సంవత్సరమునకు మంజూరు చేయవలసి ఉన్న 03 విడతల ఫీజు రియం బర్స్మెంట్ వివరాలు సచివాలయ వార్డు ఎడ్యుకేషన్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీ లేదా సంక్షేమము, విద్యా సహాయకులు లాగిన్‌లో పొందుపచినట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ, సాధికార అధికారి బి.రాధిక ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

ఘనంగా జాబ్ అచీవర్స్ డే

సర్వేయింగ్ టోటల్ స్టేషన్ అందచేసిన దృశ్యం

విద్యార్థినికి ఆఫర్ లెటర్ అంద చేస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, మే 26 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ శివారులోని ఆటోనగర్ సమీపంలో వున్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సోమవారం జాబ్ అచీవర్స్ డే ఘనంగా నిర్వహించారు. కళాశాల నుండి 69 మంది విద్యార్థులు కల్ప తరువు ప్రాజెక్ట్, రాయల్ ఎన్‌ఫీల్డ్, అకృతి కన్‌స్ట్రక్షన్ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ హరిబాబు, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ సునీల్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను వారు అభినందించారు. 10వ తరగతి అనంతరం పాలిటెక్నిక్ విద్య ద్వారా చిన్న వయసులోనే ఉపాధి అవకాశాలు పొందవచ్చున్నారు. అనంతరం విద్యార్థులకు ఆఫర్ లెటర్లు అందచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

సర్వేయింగ్ టోటల్ స్టేషన్ అందజేత :

స్థానిక అల్ట్రాటెక్ యాజమాన్యం పాలిటిక్నిక్ కళాశాలకు కార్పోరేట్ రెస్పాన్సిబిలిటీ పథకం ద్వారా సర్వేయింగ్ టోటల్ స్టేషన్ వితరణ చేశారు. కళాశాల ప్రయోగశాలలో తగినన్ని సర్వేయింగ్ ఎక్యుప్‌మెంట్స్ లేక ఇబ్బందులు పడుతున్నారని ప్రిన్సిపాల్, అధ్యాపకులు తెలియచేయడంతో స్పందించిన యాజమాన్యం సర్వేయింగ్ టోటల్ స్టేషన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అల్ట్రాటెక్ ఫంక్షన్ హెడ్ రంగకుమార్, బాబు ప్రసన్నకుమార్ (హెచ్ఒడిమెడికల్ సర్వీసెస్), సురపునాయుడు (సెక్షన్-హెడ్ సిఎస్ఆర్), గోపాల్‌రెడ్డి, సుప్రళయ, తదితరులు పాల్గొన్నారు.

ఆర్డిటి సేవలను కొనసాగించాలని తాసిల్దారుకు వినతి పత్రం

తాసిల్దార్ రవికుమార్ కు వినతి పత్రం అందజేస్తున్న ఆర్డిటి మండల గ్రామ ప్రజలు

నల్లచెరువు మే 26 ప్రభాతవార్త..

నల్లచెరువు మండల వ్యాప్తంగా నిరుపేదలకు సేవా కార్యక్రమాలు సహాయాన్ని అందిస్తున్న ఆర్డిటి సమస్త ఆర్ డి టి రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ను యధావిధిగా కొనసాగించాలని నల్లచెరువు మండలం పరిధిలో ఉన్నటువంటి పలు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో మహిళలు తరలివచ్చి సోమవారం గ్రీవెన్స్ లో. తాసిల్దార్ కార్యాలయ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఆర్డిటి అనంతపురం శ్రీ సత్య సాయి జిల్లాలో బడుగు బలహీన వర్గాలకు ఉచిత చదువు మెడిసిన్ మరి కొంతమంది పిల్లలను దత్తతకు తీసుకొని పలు సేవ కార్యక్రమాలు చేస్తున్నారన్నారు తాసిల్దార్ రవికుమార్ కు వినతి పత్రం అందజేశారు తాసిల్దార్ మాట్లాడుతూ ఆర్డిటిని కొనసాగించే విధంగా ఉన్నత అధికారులకు దృష్టికి తీసుకెళ్తామని. తెలిపారు

భరత నాట్యం. కూచిపూడి నృత్యం లలో సర్టిఫికెట్, డిప్లామా పరీక్షలు

అనంతపురం కల్చరల్, మే 26 ప్రభాతవారర్త

భరత నాట్యం. కూచిపూడి నృత్యం లలో సర్టిఫికెట్ మరియు డిప్లామా పరీక్షలు కడప యోగి వేమన యూనివర్సిటీ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ద్వారా జరుగుతాయనిఅధికృత ధర్మవరం కూచిపూడి కళా కేంద్రం డైరెక్టర్ మంజులా కళ్యాణ్ పేర్కొన్నారు. కూచిపూడి కళా కేంద్రం డైరెక్టర్ మంజులా కళ్యాణ్ మాట్లాడుతూ సనాతన సాంప్రదాయ నృత్యాలను నలు దిశల వ్యాపింప చేయాలనే ఉద్దేశంతో శ్రీ యోగి వేమన విశ్వవిద్యాలయం కడప వారు పరీక్షలను జూలై మాసంలో నిర్వహిస్తున్నారన్నారు. 10 సంవత్సరాలు వయసు నిండిన ప్రతి ఒక్కరూ పరీక్షలు రాశి ధృవీకరణ పత్రాలను పొందవచ్చును అన్నారు.

డిప్లామా ధ్రువీకరణ పత్రం కోసం పదోవ తరగతి, ఆ పైన పాస్ అయిన వారు అర్హులు అన్నారు. అభ్యర్థులు తాము శిక్షణ పొందిన సంస్థ లేదా గురువు చే శిక్షణ కాలం పత్రాన్ని తీసుకోవాలన్నారు మరిన్ని వివరాలకు వివరములు కు సెక్రటరీ కూచిపూడి కళా కేంద్రం బండి గార్డెన్స్ రోడ్ ధర్మవరం సత్యసాయి జిల్లా 9493163544 సంప్రదించాలన్నారు.

04ATP26_04ATP26.qxd 26-05-2025 PM 10:54 Page 1

జూన్ 4న వెన్నుపోటు దినంగా పాటించాలని మాజీమంత్రి రామచంద్రారెడ్డి పిలుపు

- చిత్తూరు జిల్లాస్థాయి సమావేశంలో పాల్గొన్న చవ్వా

అనంతపురం, మే 26 ప్రభాతవార్త బ్యూరో

జూన్ 4వ తేదీని వెన్నుపోటు దినంగా పాటించి జిల్లా కలెక్టరేట్ల ఎదుట వైసీపీ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టాలని రాష్ట్ర మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వైసీపీ నేతలకు పిలుపునిచ్చారు. తిరుపతి లోకసభ పరిశీలకులు మేడా రఘునాథరెడ్డి, చిత్తూరు లోకసభ పరిశీలకులుగా చవ్వా రాజశేఖరరెడ్డిలు నియమితులయ్యారు. వారి పరిచయ కార్యక్రమంలో భాగంగా చిత్తూరు జిల్లాస్థాయి సమన్వయకర్తల సమావేశం సోమవారం తిరుపతిలోని బైపాస్ రోడ్డులో గల పీఎల్ఆర్ కన్వెన్షన్ హాలులో నిర్వహించారు. సమావేశంలో రాయలసీమ రీజినల్ కోఆర్డినేటర్, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి, వైసీపీ తిరుపతి జిల్లా అధ్యక్షులు భూమన కరణాకర్‌రెడ్డి హాజరయ్యారు.

ఈ సందర్భంగా పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి మాట్లాడుతూ.. కార్యకర్తలను, నాయకులను, నియోజకవర్గ అధ్య క్షులను సమన్వయం చేస్తూ, పార్టీ బలోపేతం కోసం కృషి చేయడానికి పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిశీలకులను నియమించారని తెలిపారు. కావున పరిశీలకులు ఆ దిశగా ముందుకువెళ్లాలన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ ప్రజలను వంచించి అధికారంలోకి వచ్చిన సందర్భంగా జూన్ 4వ తేదీన వెన్నుపోటు దినోత్స వంగా పరిగణించి రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ల వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్ట నున్నట్లు వివరించారు. కార్యక్రమంలో వైసీపీ తిరుపతి జిల్లా అధ్యక్షులు భూమన కరణాకర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు, తిరుపతి పార్లమెంట్ నియో జకవర్గ పరిశీలకులు మేడా రఘునాథరెడ్డి, చిత్తూరు పార్లమెంట్ నియోజ కవర్గ పరిశీలకులు చవ్వా రాజశేఖరరెడ్డి, శాసనమండలి సభ్యులు కేఆర్‌జే భరత్, సిపాయి సుబ్రమణ్యం, రెడ్డెప్ప, ఆర్కే రోజా, నారాయణస్వామి, మధు సూధణ్, వెంకట గౌడ్, డాక్టర్ సునీల్ కుమార్, నూకతోటి రాజేష్, భూమన అభినయ రెడ్డి, చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, విజయానందరెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి శివశంకర్‌రెడ్డి, కృపా లక్ష్మి, తిరుపతి వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డితో చవ్వా రాజశేఖర్‌రెడ్డి

తిరుపతిలో వైసిపి నేతల చవ్వా రాజశేఖర్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

గన్ లైసెన్స్ మంజూరు చేయాలని కలెక్టర్‌కు వినతి

తాడిపత్రిటౌన్, మే 26 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని అంజనేయస్వామి మాన్యంలో నివాసం వుంటున్న ఎంఆర్‌పిఎస్ నాయకుడు పి.రాజారత్నం తనకు గన్ లైసెన్స్ మంజూరు చేయాలని సోమవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కారవేదికలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్‌కు వినతిపత్రం అందచేశాడు. ఈ సందర్భంగా రాజారత్నం మాట్లాడుతూ తాను మాదిగ దండోరాలో దాదాపు 20 సంవత్సరాలుగా క్రియాశీలకంగా సంఘసంస్కర్తగా ప్రజల సమస్యల పరిష్కారానికై పోరాడుతూ ఉంటానని ఈ విషయంలో ప్రజల సమస్యల పట్ల పోరాడి తనకు రక్షణ కరువైనందున మాకు గన్ లైసెన్సు మంజూరు చేయాలని కోరారు. ఎందుకంటే ఇటీవల నార్పల మండల కేంద్రంలో ఎంఆర్‌పిఎస్ సీనియర్ నేత ప్రజల ప్రక్షాన పోరాడుతున్నాడని ఒక భూమి వివాదంలో సమస్య పరిష్కారానికి పోరాడుతుండడంతో గుర్తు తెలియని వ్యక్తులు అతన్ని వెంబడించి ఆ భూమి సమస్యల నుండి నువ్వు తప్పకుంటావా లేదా ఇంకొకసారి భూమి సమస్యల మీద అర్జీలు ఇస్తే చంపుతామని బెదిరించారని ఇలా ప్రతి గ్రామంలో ప్రతి మండలంలో దళిత సంఘం నాయకులకు రక్షణ కరువైందని మమ్మల్ని మేము కాపాడుకోవడానికి సెల్ఫ్ డిఫెన్స్ చేసుకోవడానికి మాకంటూ ఆయుధ లైసెన్స్ కావాలని కావునా ఈ విషయాన్ని తమరు పరిశీలించి మాకు గన్ లైసెన్స్ మంజూరు చేయాలని ఆయన కలెక్టర్‌ను కోరారు.

కలెక్టర్‌కు వినతిపత్రం అందచేస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకుడు

తహశీల్దార్ కార్యాలయం ఎదుట వ్యక్తి ఆత్మహత్యాయత్నం

- గతంలో కూడా అధికారులపై బెదిరింపులు

పుట్లూరు, మే 26 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట జంగంరెడ్డిపేట గ్రామానికి చెందిన చాకల అప్పన్న అనే వ్యక్తి పురుగులమందుతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా వున్నాయి. మడుగుపల్లి గ్రామ రెవెన్యూ సర్వేనెంబర్ 23-2లో చాకల అప్పన్న అనే వ్యక్తి 1.70 ఎకరాలు సాగులో వుండగా అదే సర్వేనెంబర్‌లో 38 సెంట్లు అదే గ్రామానికి చెందిన గుత్తా పావని అనే మహిళ సాగులో వుంది. అందులో బోరుబావులు, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసుకున్నారు. కాగా ఆ భూమి నాకే చెందుతుందని అప్పన్న అనే వ్యక్తి గత ఐదు సంవత్సరాలుగా అనేకమార్లు జిల్లా ఉన్నతాధికారులకు, మండల అధికారులకు వినతిపత్రాలను అందచేయడం జరిగింది. అయితే జిల్లా ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి గుత్తా పావనికే హక్కు కలిగి వుందని చెప్పడంతో చాకల అప్పన్న అధికారులపై బెదిరింపు దోరణి వ్యవహరించాడు. గత ఏడాది జూలై 6వతేదీన జిల్లా కలెక్టర్ ఆ భూమికి సంబంధించి మార్కెట్ ధర ప్రకారం పావని చెల్లింపు చేయాలని ఆదేశాలు ఇచ్చినట్లు తహశీల్దార్ శేషారెడ్డి తెలిపారు. దీన్ని జీర్ణించుకోలేక అప్పన్న అధికారులపై బెదిరింపు దోరణి చేస్తూ ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు సమాచారం. ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన అప్పన్నను చికిత్స నిమిత్తం తాడిపత్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి వుంది.

చికిత్స పొందుతున్న చాకల అప్పన్న

హామీలు అమలు చేయలేక కక్షసాధింపు రాజకీయాలు చేస్తున్న కూటమి ప్రభుత్వం

- వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, మే 26 ప్రభాతవార్త

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేక రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు రాజకీ యాలకు పాల్పడుతోందని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. మాజీ మంత్రి నెల్లూరు జిల్లా అధ్యక్షులు కాకాణజ గోవర్ధన్‌రెడ్డి అరెస్టును వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మీడి యా సమావేశంలో ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో అన్ని వర్గాల ప్రజలకు ఆచరణ సాధ్యం కాని హామీలను గుప్పించి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం దాదాపు ఏడాది గడస్తున్నా ఒక్క సంక్షేమ పథకాన్ని అమలు చేయలేకపోతున్నారన్నారు.

ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు వైసిపి నేతలపై అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేస్తున్నారని విమర్శలు చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసిపి నేతలనే కాకుండా ఐఏఎస్, ఐపిఎస్ అధికారులపై కూడా అక్రమ కేసులు బనాయిస్తూ జైళ్లకు పపంపిస్తున్నారని విమర్శిం చారు. గతంలో చంద్రబాబు నాయుడు పలు మార్లు ముఖ్య మంత్రిగా ఉన్నప్పటికీ అప్పట్లో ఇలాంటి కక్ష సాధజంపు రాజకీ యాలకు పాల్పడలేదన్నారు. నేడు అందుకు భిన్నంగా రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని పక్కన పెట్టి రెడ్‌బుక్ రాజ్యా ంగాన్ని అమలు చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వ అక్రమ కేసులకు ఎవరూ భయపడే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. అక్రమ కేసు లపై న్యాయ బద్ధంగా పోరాడుతామని పేర్కొ న్నారు. రానున్న రోజుల్లో అక్ర మ కేసులపై తగిన మూ ల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థి తి వస్తుందని హెచ్చ రించారు. సమావేశంలో వైసిపి నగరాధ్య క్షులు చింత సోమశేఖర్‌రెడ్డి, బూత్ కమిటీ జిల్లా అధ్యక్షులు ఎద్దుల అమర్‌నాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న అనంత

పట్టువస్త్రాలంకరణలో శ్రీబుగ్గరామలింగేశ్వరుడు

తాడిపత్రిటౌన్, మే 26 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి సోమవారం పట్టువస్త్రాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ఆలయ అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మలు స్వామివా రికి పంచామృతాభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పూలమాలలతో పాటు పంచముఖ వెండి కవచంతో ప్రత్యేక ంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు అర్చకులు నందుస్వామి, రామకృష్ణశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజనేయులు, కమిటీ సభ్యులు చంద్రమోహన్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామిని అలంకరించిన దృశ్యం

గోవధను అరికట్టాలి

- జిల్లా సరిహద్దులో చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలి

- జైశ్రీరామ్ భక్త మండలి అధ్యక్షులు నిచ్చెనమెట్ల రాధాకృష్ణ వినతి

జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందచేస్తున్న రాధాకృష్ణ

తాడిపత్రిటౌన్, మే 26 ప్రభాతవార్త

హిందువుల ఆరాధ్య దైవమైన గోమాతలను బక్రీద్ సందర్భంగా జరిగే గోవధను అరికట్టాలని తాడిపత్రిలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అనంతపురం జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణశర్మకు జైశ్రీరాం భక్తమండలి అధ్యక్షులు నిచ్చెనమెట్ల రాధాకృష్ణ వినతిపత్రం అందచేశారు. జూన్ 7వతేదీ జరిగే బక్రీద్ సందర్భంగా హిందువుల పరమ పవిత్రమైన గోమాతలను కొంతమంది ముస్లింలు వధించనున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ గోవధను అరికట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. గోవుల అక్రమ రవాణా జరగకుండా జిల్లా సరిహద్దులో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి గోవులను కాపాడాలని ఆయన అధికారులను కోరారు.

యోగాంధ్ర క్యాంపెయిన్‌లో అనంతపురం జిల్లాను అగ్రస్థానంలో నిలపాలి

- జిల్లా ప్రజలు యోగాను నిత్యం అభ్యసించాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

తాడిపత్రిటౌన్, మే 26 ప్రభాతవార్త

యోగాంధ్ర క్యాంపెయిన్‌లో రాష్ట్రంలో అనంతపురం జిల్లాను అగ్రస్థానంలో నిల పాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం తాడిపత్రి పట్టణంలోని శ్రీబుగ్గరామ లింగేశ్వరస్వామి ఆలయం వద్ద యోగాంధ్ర-2025లో భాగంగా యోగా కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. యోగా మాస్టర్ అందరి చేత యోగాసనాలు వేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో యోగా కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ఇందులో భాగంగా తాడిపత్రి పట్టణంలోని పురాతన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద యోగాంధ్ర కార్యక్రమాన్ని మంచి ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహించుకోవడం జరిగిందన్నారు. మంచి ఆలోచనతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యోగాంధ్ర కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని, అందరూ ఆరోగ్యాన్ని బాగా వుంచుకో వాలన్నారు. ప్రతి ఒక్కరూ నిరంతరం యోగా చేయడం అలవాటు చేసుకో వాలన్నారు. ఈ కార్యక్రమాలను జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలైన గుత్తి కోట, తాడిపత్రిలోని శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి దేవాలయం, అనంతపురంలోని శిల్పారామంలో కూడా ఏర్పాటు చేయడం జరుగుతోం దన్నారు. తాడిపత్రిలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం పట్ల స్థానిక ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డికి జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.

అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ శ్రీబుగ్గరామలిం గేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. ముందుగా ఆలయ అర్చకులు పూర్ణకు ంభంతో కలెక్టర్‌కు స్వాగతం పలికారు. తరువాత శ్రీబుగ్గరామ లింగేశ్వరస్వామి, శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవార్లను, శ్రీసీతారామచంద్రులను జిల్లా కలెక్టర్ దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జిల్లా కలెక్టర్‌కు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, మున్సిపల్ కమీషనర్ శివరామకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్లు తలారి అరుణ, షెక్షావలి, ఆర్డీఓ కేశవనాయుడు, ఎస్‌డిసి మల్లికార్జునుడు, డిఐపిఆర్ఓ పి.గురుస్వామిశెట్టి, డిఎంహెచ్ఓ డాక్టర్ ఈబి.దేవి, జిల్లా టూరిజం అధికారి జయకుమార్‌బాబు, డ్వామా పిడి సలీంబాష, ఎంపిడిఓ ఫజిల్, ఇఆర్‌డి వెంకటేష్, జనసేన నాయకుడు శ్రీకాంత్‌రెడ్డి, భూమా నాగరాగిణి, వివేకానంద యోగ సెంటర్ గురువు వై.ఆంజనేయులు, యోగ సెంటర్ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, యోగ గురువు డాక్టర్ శ్రీనివాసులు, ఆలయ ఇఒ రామాంజనేయులు, ఆలయ అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మ, మహేష్‌శర్మ, రవిశర్మ, నందుస్వామి, రామకృష్ణశర్మ, ఆయా శాఖల జిల్లా అధికారులు, టీచర్లు, విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

యోగాలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

కలెక్టర్‌కు పూర్ణకుంభంతో స్వాగ తం పలుకుతున్న శివాలయం అర్చకులు

శ్రీబుగ్గరామలింగేశ్వరున్ని దర్శించుకుంటున్న జిల్లా కలెక్టర్

జగన్‌రెడ్డి ఇలాఖాలో పసుపు సైన్యం బలం చూపిద్దాం

మొదటిపేజి తరువాయి... చాలా మంది వెళ్లలేకపోయారని ఈసారి మనకు దగ్గర్లో వున్న కడపలో మహానాడు జరుగుతున్నందున నియోజకవర్గం నుండి పెద్దఎత్తున హాజరు కావాలన్నారు. ఇందుకోసం 120 బస్సులు, వంద కార్లు, ఇతర వాహనాలు ఏర్పాటు చేశామన్నారు. అలాగే 8 వేల మంది వరకు వచ్చేలా ప్రణాళికలు చేసినట్టు చెప్పారు. మహానాడుకు హాజరయ్యే నాయకులు, కార్యకర్తలు ఇబ్బంది పడకుండా వుండేందుకు గదులు, భోజన సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈనెల 27, 28తేదీల్లో ముఖ్యనాయకుల సమావేశాలు మాత్రమే వుంటాయన్నారు. కాబట్టి డివిజన్‌లో కీలక నాయకులు, పార్టీ పదవుల్లో వుండే నాయకులు మాత్రమే హాజరు కావాలన్నారు. ఈ నెల 29న మాత్రం ప్రతి కార్యకర్త ఈ కార్యక్రమానికి రావాలన్నారు. మహానాడుకు వెళ్లే ప్రతి కార్యకర్త మెడలో టిడిపి సభ్యత్వ కార్డు వుండాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత అందరిపై వుందని దగ్గుపాటి అన్నారు. మరోవైపు మహానాడు నియోజకవర్గ సమన్వయకర్త ఆకాశపుస్వామి, నియోజకవర్గ పరిశీలకులు లక్ష్మినారాయణలు మాట్లాడుతూ అర్బన్ నియోజకవర్గంలోని 50 డివిజన్లు, నాలుగు పంచాయతీల నుండి కార్యకర్తలు మహానాడులో భాగస్వామ్యం కావాలన్నారు. పార్టీ ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలిస్తోందని ఇక్కడ ఎవరు బాగా పని చేస్తారో భవిష్యత్తులో వారికి గుర్తింపు వుంటుందని వారు స్పష్టం చేశారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 90 పిటీషన్లు

అనంతపురం కలెక్టరేట్, మే 26 ప్రభాతవార్త

జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి 90 పిటీషన్లు వచ్చాయి. జిల్లా ఎస్‌పి పి.జగదీష్ ఆదేశాల మేరకు అదనపు ఎస్‌పి డి.వి.రమణమూర్తి ప్రజల నుండి పిటీషన్లు స్వీకరించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన నాణ్యతగా పరిష్కారం చూపాలన్న రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఈ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలు మూలల నుండి వచ్చిన ప్రజలు స్వేచ్ఛగా పిటీషన్లు అందచేశారు. అదనపు ఎస్‌పి పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడారు. వారి సమస్యలను విని అక్కడి కక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదు లపై చట్టపరంగా చర్యలు తీసు కునేలా ఆదేశాలు జారీ చేశా రు. ప్రజా ఫిర్యాదుల పరి ష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భార్యా భర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యా దులు అందాయి. ఈ కార్యక్రమంలో గుంతకల్లు డిఎస్‌పి శ్రీనివాస్ పాల్గొన్నారు.

పిటీషనర్లతో మాట్లాడుతున్న అదనపు ఎస్‌పి

లక్కప్పను విభేదిస్తూ పార్టీ అధినేత జగన్ ను కలవనున్న ద్వితీయ శ్రేణి నేతలు

మొదటిపేజి తరువాయి... పాల్పడుతున్న చర్యలను నిరసిస్తూ అనాదికాలంగా పార్టీలో నే ఉంటు పనిచేస్తూ వస్తున్న ద్వితీయ,తృతీయ , పార్టీ పదవులు , గత ఎన్నికల్లో గెలుపొం దిన ఎంపీపీలు ఎంపీటీసీలు . సర్పంచులు . మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ లు , మండల కన్వీనర్లు . మాజీ నేతలు . సంఘటితంగా ఏర్పడి మడకశిర పట్టణంలోని సోమవారం మధ్యాహ్నం ఓ గ్రామీణ ప్రాంతానికి వెళ్లే రహదారిలో ఉంటున్న నూతనంగా నిర్మించిన నివాస గృహంలో దాదాపు 100 మంది దాకా సమన్వయంతో సంఘటితంగా ఈ ఇరువురి నేతలకు వ్యతిరేకంగా ప్రత్యేక సమావేశం జరుపుకున్నట్లు అత్య ంత విశ్వనీయ సమాచారం , ప్రధానంగా ఈ సమావేశంలో సమన్వయకర్త ఈరలక్కప్పను మాజీ ఎమ్మెల్యే పై అప్పట్లో వచ్చిన ఆరోపణలను దృష్టిలో ఉంచుకొని తమ అధినేత సామాన్య కార్యకర్త అయిన ఈరలక్కప్పకు శాసనసభ్యుడు పదవికి అవకాశం కల్పించి ఎన్నికల బరిలో దించితే . ఆనాటి నుండి నేటి వరకు కార్యకర్తలతో మమేకం కాకపోవడం ప్రస్తుత అధికార, అప్పట్లో ప్రతిపక్ష పార్టీగా ఉంటున్న నేతలు పార్టీని తమ అధినేతను బ్రష్టు పట్టిస్తు , తమ అధినేతపై నీలా పనిందలు వేస్తున్న సందర్భంలో సైతం నిమ్మకు నీరెత్తినట్లు ఉంటూ రావడానికి జీర్ణించుకోలేకపోయమని మనోవేదనతో చర్చించు కున్నట్లు తెలిసింది, వైకాపా పార్టీలో కష్టపడ్డ కార్యకర్తకు పదవులు కట్టబెట్టకుండా కేవలం కీలక నేతలను ఎవరిని సాంప్రదింపులు జరపకుండా ఏకపక్ష నిర్ణయంతో తనకు అండగా నిలిచే వారికి పదవులు కట్టబెట్టడం ఎంతవరకు సమంజసం అని , ఇలాగైతే పార్టీ బలోపేతం కాదు కదా బ్రష్టు పట్టిపోవడం ఖాయమంటూ విమర్శలు గుప్పించినట్లు తెలుస్తుంది , ఈ నేపథ్యంలోనే అధినేత , మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలపై ప్రత్యేక దృష్టి సారించి ఈరలక్కప్ప చేస్తున్న అక్రమ చర్యలకు అడ్డు కట్ట వేయాటంతో పాటు నేతల మధ్య చిచ్చు రేపుతున్న కుటిల యత్నాలకు చెక్ పెట్టడంతో పాటు అవసరమైతే ఇతనిని సమన్వయకర్త పదవి నుండి తప్పించి మరొకరికి అవకాశం కల్పిస్తే నియోజ వర్గంలో బంగారు భవిష్యత్తు వేసుకోవడం ఖాయమని సమావేశంలో పలువురు బాహాటంగ మాట్లాడుకున్నట్లు నిగూడా సమాచారం , మొత్తం మీద వైకాపా పార్టీ అధిష్టానం లక్కప్పకు చెక్ పెడుతుందా లేదా నేతల మధ్య నెలకొన్న అభద్రత భవాన్ని తొలగించి . నేతలను సమన్వయం చేసి వైసిపి పార్టీని పటిష్టం . చేసుకుంటుందా వేచి చూడాల్సి ఉంది మరి!...

ఘనంగా ప్రభాకర్‌చౌదరి జన్మదిన వేడుకలు

అనంతపురం, మే 26 ప్రభాతవార్త బ్యూరో

నమ్మిన వారికి అండగా నిలిచే మీ నైజం.. ఇచ్చిన మాటకు కట్టుబడే మీ వ్యక్తిత్వం.. ప్రజా సేవ కోసం మీరు పడే తపన..మాకు నిత్యం స్ఫూర్తిని కలిగిస్తూనే ఉంటాయని, ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవా లని.. మీరు ఎంతో ఉన్నతమైన స్థానానికి ఎదగాలని అల్లాని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను..అని అనంతపురం జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ ఉపాధ్యక్షు లు మీకే.గౌస్ పీరా అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరితో పేర్కొన్నారు. అనంతపురం జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు గౌస్ పీరా ఆధ్వర్యంలో వైకుంఠం ప్రభాకర్ చౌదరి జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌చౌదరిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ కాలనీ నబి రసూల్, ఎర్నాల కొట్టాల అజీజ్, ఎర్నాల్ కొట్టాల దూదేకుల రఫీ, ముస్లిం సోదరులు కలిసి ప్రభాకర్‌చౌదరికి పూలబొకేలను అందజేసి వైకుంఠ ప్రభాకర్ చౌదరికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వారితోపాటు టిడిపి నేతలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభాకర్ చౌదరికి శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రభాకర్ చౌదరికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యాలు

అధికారులు క్షేత్రస్థాయిలో వెళ్లి పిజిఆర్ఎస్ అర్జీలను పరిష్కరించాలి

మొదటిపేజి తరువాయి... పరిష్కరించాల న్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 70 నుండి 80 శాతం భూ సంబంధిత సమస్యలు, సర్వే, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలకు సంబ ంధించి పిటిషన్లు అందుతున్నాయన్నారు. ప్రజల నుండి పలు మార్లు అందే అర్జీలను పరిశీలించడానికి ఒక విధానాన్ని ప్రవేశపెట్టామన్నారు. ఆ విధానంలో ముందుగా అర్జీదారుని ఆధార్ నెంబర్‌లో గతంలో వారు ఏదైనా అర్జీలను ఇవ్వడం జరిగిందా పరిశీలించాల్సి వుంటుందన్నారు. ఒకవేళ ఇచ్చి వుంటే ఏఏ సందర్భాల్లో ఇచ్చారో ఆ వివరాలన్నింటిని గులాబీ రంగు పేపర్‌లో నమోదై ప్రింట్ కావడం జరుగుతుందన్నారు. ఆ వివరాలను ఆధారంగా ఆ పిటీషన్ గతంలో ఎందుకు పరిష్కరించలేక పోయారో అధికా రులు కూలంకుశంగా పరిశీలించాల్సి వుంటుందన్నారు. జిల్లా అధికారులు వారంలో ఒకసారి క్షేత్రస్థాయిలోకి వెళ్లి అర్జీలను పరిష్కరించాలన్నారు. అర్జీదారునికి ఎండార్స్ మెంట్ రసీదును అందివ్వాలని, దీంతో పాటు ఆ ఎండార్స్ మెంట్‌ను పిజిఆర్ ఎస్ వెబ్‌సైట్‌లో అప్లోడ్ చేయాలన్నారు.

దాన్ని ప్రింట్ తీసి పోస్ట్ ద్వారా అర్జీదారునికి పంపాలని, అర్జీ దారుని ఫోన్ నెంబర్ ఆధారంగా వారి వాట్సాప్ కు పంపడంతో పాటు సంబంధిత గ్రామస్థాయి అధికారికి నేరుగా అందించాలన్నారు. అదేవిధంగా తాడిపత్రి జర్నలిస్టులు తాడిపత్రి పట్టణంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయాలని, జర్నలిస్టులకు ఇంటి పట్టాలను పంపిణీ చేయాలని, జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను అమలు పరచాలని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జర్నలిస్టులు వెంకట రామిరెడ్డి, కన్నా, నాగరాజు, ఎర్రిస్వామి, మధుకుమార్, పుల్లయ్య, మధు, వినోద్, రామాంజి